## మద్యం వద్దు.. విద్య ముద్దు : ఏబీవీపీ

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు5 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏడికి వినతిపత్రం అందజేయడం జరిగింది. హవేళిఘనపూర్ మండలంలో రెసిడెన్షియల్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల మధ్య ఉన్న వనదుర్గ వైన్స్‌ని తొలగించాలని కోరామని, హవేళి ఘనపూర్ మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాల, బీఎడ్ కళాశాల, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్న స్థలంలో, పరిసర ప్రాంతంలో వైన్స్ గత కొన్ని రోజులుగా కొనసాగుతుందని ఏబీవీపీ నాయకులు అన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ,అలాగే మద్యం తాగిన ఆకతాయిలులు రోడ్డుపై విచ్చలవిడిగా తిరగడం వల్ల విద్యార్థులందరూ భయభ్రాంతులకు గురవుతున్నారని, విద్యార్థులు అనుక్షణం తిరిగే ప్రాంతం కాబట్ట జరగరాని అనార్ధలు జరిగే అవకాశం ఎక్కువగా ఉటుందన్నారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని, కాబట్టి విద్యాలయాల మధ్య మద్యం షాపులు ఉండకుండా చర్యలు తీసుకొని హవేళిఘనపూర్‌లో గల మద్యం విక్రయించే దుకణాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఉదయ్ కిరణ్, కార్యకర్తలు వర్షిత్, అనిల్, మారుతి, చిన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : టిపిటిఎఫ్ డిమాండ్

**సంగారెడ్డి మున్సిపాలిటి , ఆగస్టు 5,ప్రభాతవార్త:**

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈసందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్,జిల్లా అధ్యక్షులు నాగరాం శ్రీనివాస్,జిల్లా ప్రధానకార్యదర్శి అనుముల రాం చందర్‌లు మాట్లాడుతూజిపిఎఫ్ విభాగంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబందించిన బిల్లులు మంజూరై పద్నాల్గు నెలలకు సంబందించిన 45కోట్ల ఇప్పటి వరకు వ్యక్తిగత ఖాతాలలోనికి జమకాలేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రెండువేల ఎడువందల నలపైఒక్క కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మంజూరైన బిల్లులకు సంబందించినవి వ్యక్తగత బ్యాంకు ఖాతాలలో జమచేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు రాంచందర్,రాంవంశీ, సంజీవయ్య, సోమశేఖర్, జీవన్ రావు, రాజీరెడ్డి, లక్ష్మయ్య,సంజీవయ్య, సుభాష్‌బాబు,బిచ్చయ్య, విజయ్‌భాస్కర్, పాండురంగారెడ్డి అశోక్‌కుమార్ తదితరులు పాలొన్నారు.


జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ దృశ్యం

## మెదక్ జిల్లా కబడ్డీ నూతన కార్యవర్గం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నూతన కబడ్డీ అసోసియేషన్‌ను శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆవరణలోని హరిత రెస్టారెట్‌లో నియమించారు. కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా డి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి రమేష్‌లను మెదక్ జిల్లా కబడ్డీ కమిటి చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బి కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్‌గా కుమార్, రవి,రాజాగౌడ్, రవి, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, ప్రశాంత్, శశికుమార్, సాయిలు, కోశాధికారిగా రవి, అడ్వైర్‌లుగా గోపాల్, శ్రీనివాస్‌రావు, సభ్యులుగా శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్, మమత, అనిల్‌కుమార్, స్వప్న, ప్రియ, శోభ, కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## 2వ ఎఎన్‌ఎంలను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ క్రమబద్ధీకరణ చేస్తామని సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట తప్పరని 2వ ఎఎన్‌ఎంలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2వ ఎఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏఐటీయూసి అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2వ ఎఎన్‌ఎంలు గత 15 యేండ్లుగా పిహెచ్‌సిలలో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా కష్టకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించారని కొంత మంది కరోనాతో చనిపోయారని అయినప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. 2వ ఎఎన్‌ఎంలను క్రమబద్ధీకరణ చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు బెక్కంటి సంపత్, ఎఎన్‌ఎంలు బాలమణి, సరిత, వనజ, బాబామ్మ, బాలనర్సవ్వ, జన్నీ లక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎఫ్ పెండింగ్ నిధులు విడుదల చేయాలి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు5 ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 22 నెలల నుండి జిల్లా పరిషత్ నుండి మంజూరీ అయి జిల్లాలో 10 కోట్ల రూపాయలు, రాష్ట్ర వ్యాప్తంగా 300 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనితో పెండ్లిళ్ల కోసం, వైద్య ఖర్చుల కోసం డబ్బులు అందకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులు ఇవ్వకుండా మీన మేషాలు లెక్కిస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 2,741 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పరిషత్ కార్యాలయాల ఎదుట టీపీటీఎఫ్ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఇకనైనా కళ్ల తెరిచి జీపీఎఫ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోకు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, గోపాల్, జిల్లా కార్యదర్శి రాజయ్య, నజీరోద్దీన్, సాయిబాబా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, సంగీత, వివిధ మండలాల బాధ్యులు పిండి నాగరాజు, అల్వాల రమేష్, బాలరాజు, రమేష్, కిరణ్, వేణుగోపాల్, రమేష్, వడ్ల రమేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, భాష, బాలపోచయయ, లక్ష్మణ్, వెంకటస్వామి, ఫణీంద్ర, తిరుపతి, నాగభూషణం, రవీందర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫెస్టివల్ లైబ్రరీస్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్



సెమినార్‌లో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్

**మెదక్ అర్బన్, ఆగస్టు5 ప్రభాతవార్త:**

ఫెస్టివల్ లైబ్రరీస్ అనే ప్రోగ్రాం శనివారం న్యూఢిల్లీ లోని ప్రగతి మైదాన్ హాల్ నెం.5 లో సాంస్కృతిక శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్‌కు జిల్లా నుంచి గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దొంతి చంద్రాగౌడ్, కార్యదర్శి వంశీకృష్ణలకు ఆహ్వానం అందింది. ఆహ్వాన్ని అందుకొని వారు డిల్లీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో చంద్రాగౌడ్ సెమినార్‌ను ఉద్దేశించి నేటి ప్రపంచంలో లైబ్రరీల ప్రాముఖ్యత గురించి, తెలగాణలో అవి చేస్తున్న సేవల గురించి ప్రసంగించారు. లైబ్రరీలను పుస్తకాల కేంద్రాలుగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా చూడాలన్నారు. ఆ దిశగా లైబ్రరీలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణలో గ్రంథాలయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇదే విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జరగాలని, అందుకు కేంద్ర ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

# ఆర్టీసీ కార్మికుల నిరసనల హోరు

### నల్ల బ్యాడ్జీలతో డిపోల ఎదుట బైటాయింపు.. రెండు గంటల పాటు నిలిచిపోయిన బస్సులు


సిద్దిపేట ఆర్టీసి డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రి వర్గం నిర్ణయం తీసుకొని అమోద ముద్ర కోసం బిల్లును గవర్నర్‌కు పంపిన విషయం తెలిసిందే!. ఆర్టీసి విలీనం బిల్లును గవర్నర్ తమిళ్‌సై అమోద ముద్ర వేయకుండ పెండింగ్‌లో పెట్టడంతో శనివారం ఉదయం ఆర్టీసి రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునివ్వడంతో జిల్లాలోని కార్మికులు నల్ల బ్యాడ్జీలతో రెండు గంటలపాటు డిపోల ఎదుట బైటాయించి నిరసనలు వ్యక్తం చేశారు. దీంతో జిల్లాలో ఉదయం రెండు గంటల పాటు ఆర్టీసి రథ చక్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, హుస్నాబాద్ డిపోల ఎదుట ఆర్టీసి కార్మికులు డిపోల ఎదుట నిరసనలు చేపట్టి బిజెపికి, గవర్నర్‌కు వ్యతిరేకంగా కార్మికులకు అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. నిరసన అనంతరం ఆర్టీసి బస్సులు రథ చక్రాలు కదిలాయి.

**మెదక్ అర్బన్‌లో..**

**మెదక్ అర్బన్, ఆగస్టు5 ప్రభాతవార్త:** మెదక్ ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు బస్సులను బయటకు తీయకుండా శనివారం ధర్నా నిర్వహించారు. టీఎస్‌ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడానికి సంబంధించిన దస్త్రాన్ని గవర్నర్‌కు పంపగా దానిని ఆమోదించకపోవడంతో ఆర్టీసీ కార్మికులు బస్సులను డిపో నుంచి బయటకు తీయకుండా ఎనిమిది గంటల వరకు ధర్నా నిర్వహించారు. మెదక్ ఆర్టీసీ కార్మికుల నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేస్తున్న టీఎస్‌ఆర్టీసీ దస్త్రాన్ని గవర్నర్ ఆమోదించపోవడం బాధాకరమని, వెంటనే ఆమోదించే విధంగా చూడాలని తెలంగాణ వ్యాప్తంగా నిరసన చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు మొగులయ్య, రాధాకిషన్ తదితర ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌టౌన్‌లో..**

**హుస్నాబాద్‌టౌన్,ఆగస్టు5,ప్రభాతవార్త :** తెలంగాణ ఆర్టీసి కార్మికులను తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయించుకున్న నేపథ్యంలో గవర్నర్ అడ్డగిస్తున్న దానికి నిరసినగా ఆర్టీసి మజ్దూర్ యూనియన్ నాయకులు థామస్‌రెడ్డి పిలుపుమేరకు హుస్నాబాద్ డిపో ఎదుల కార్మికులు శనివారం ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు ధర్నా నిర్వాహించారు.


మెదక్‌లో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు


దిడిగిలో గడప గడపకు కాంగ్రెస్ నిర్వహిస్తున్న నాయకులు

## దిడిగిలో గడప గడపకు కాంగ్రెస్

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని దిడిగి గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రధాన చౌరస్తా (జహీరాబాద్-బీదర్ రోడ్డు) వద్ద పార్టీ జండాను కాంగ్రెస్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆవిష్కరించారు. గ్రామంలోని ఆయా వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి డిక్లరేషన్ కరపత్రాలను పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను, చేపట్టే అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఏకకాలంలో రైతుల పంట రుణాలను 2లక్షల రూపాయలను మాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వార భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు 15వేల రూపాయలను, భూమి లేని ఉపాధి రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 25వేల నెలవారి గౌరవ పెన్షన్ అందిస్తామన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకు మొదటి ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జాబ్ క్యాలెండర్ రూపకల్పన, 4వేల రూపాయల నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందన్నారు. వితంతులు, వృద్ధులకు 4వేల చొప్పున పెన్షన్‌లు అందిస్తామన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, నియోజకవర్గ ఇంచార్జి నరేష్ గౌడ్, నాయకులు అక్బర్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్


పల్లె ప్రగతి పనుల రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రగతి పనులకు సంబంధించిన రికార్డులను శనివారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. మండలంలోని తుంకుట, సత్వార్, చిరాగ్‌పల్లి, గోవింద్‌పూర్, లచ్చినాయక్ తండా గ్రామాలను సందర్శించి పంచాయితీ కార్యాలయాల్లో గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయితీలకు ప్రభుత్వం అందించే నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ గ్రామాలు అభివృద్ధి వైపు ఉరకలు వేసేలా పనులు చేపట్టాలని, చేపట్టిన పనులను రికార్డుల్లో నమోదు చేస్తూ ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ మహేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు త్వరితగతిన సీఎంఆర్ పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ అర్బన్, ఆగస్టు5 ప్రభాతవార్త:** జిల్లాలో రైస్ మిల్లర్లు త్వరితగతిన సీఎంఆర్ (కస్టమ్స్ మిల్లింగ్ రైస్) 100 శాతం పూర్తి చేసి రైస్ డెలివీర అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులు, జిల్లా రైస్ మిల్లయ్య యాజమాన్యంతో సీఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2021-22 ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించిన సీఎంఆర్ పూర్తి చేయవలసిన రైస్ మిల్లర్లు నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. 2021-22 ఖరీఫ్, రబీలో దాదాపు 46 మిల్లులు సీఎంఆర్ ఇంకా పూర్తి చేయాలని, వారు నిర్ణీత కాలంలో ప్రభుత్వానికి అందజేయవలసిన సీఎంఆర్ అందజేయాలన్నారు. మిల్లింగ్ పూర్తి చేయని రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2021-22 సీఎంఆర్ 100 వాతం పూర్తి చేసిన మిల్లర్లకు 2022-23కి అనుమతి ఇస్తామన్నారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేరకు రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. రనైస్ మిల్లర్లు నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలన్నారు. హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లింగ్ పూర్తి చేసిన మిల్లర్లు రికొన్సలేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు చంద్రపాల్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సమిష్టి బాధ్యతగా సీఎంఆర్ చేసి ప్రభుత్వానికి సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధకారి బ్రహ్మారావు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బరిలో బిఆర్‌ఎస్ సిట్టింగ్ స్థానం ఖాయం

**- సిపిఐకి హుస్నాబాద్‌లో సీటు..బిఆర్‌ఎస్‌లో సతీష్‌బాబు గల్లంతు ఉత్త పుకార్లు**
**- సిపిఐకి సిట్టింగ్ సీటు అనేది ఒట్టి మాటలే**
**- అధిష్టానం కామ్రేడ్‌లకు మహా అయితే శాసనసమండలి కేటాయింపు**

**హుస్నాబాద్,ఆగస్టు5,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలో అనాటి టిఆర్‌ఎస్ పార్టీనుండి నేటి బిఆర్‌ఎస్ పార్టీ వరకు ఇక్కడి సీటును తమ పార్టీ అభ్యర్థికి కాకుండా వామపక్ష పార్టీ అయిన సిపిఐ పార్టీకి కేటాయిస్తుందని మంగళవారం జరిగిన ప్రచారం ఒక ఉత్త పుకార్లు అని బిఆర్‌ఎస్ పార్టీ వర్గాలు కొట్టి పారేస్తున్నాయి.మహా అయితే తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీకి శాసనమండలి సభ్యత్వాలను కట్టబెడుతుంది కానీ శాసనసభకు మాత్రంఎలాంటి పొత్తులు పెట్టుకోదని ఆ పార్టీ శ్రేణులు అంటున్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు సిట్టింగ్ స్థానాలను మాత్రమే మార్చే అవకాశముందని క్లీన్‌చిట్‌గా వెలుగుపొందిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌ను ఎట్టిపరిస్థితిలోనూ హుస్నాబాద్‌లో కాకుండా సీటును వామపక్ష పార్టీలకు కట్టబెట్టే యోచన ఉండదని ఖరాఖండిగా బల్లగుద్ది మరీచెబుతున్నారు.శాసనసభ్యునిగా మంచి సౌమ్యునిగా పేరుగాంచిన సతీష్‌కుమార్‌ను కాదని హుస్నాబాద్ నియోజకవర్గంలో మరో అభ్యర్థిని పోటీ చేయించే యోచన తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ చేయబోదని హుస్నాబాద్‌లో పార్టీ శ్రేణులు వాదిస్తున్నాయి.హుస్నాబాద్‌లో ఇటీవలికాలంలో అర్థం పర్థంలేని ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరించడం విపక్షాలకు పరిపాటిగా మారాయని సతీష్‌కుమార్‌ను హుస్నాబాద్ నియోజకవర్గంలో పోటీలో తట్టుకుని నిలబడలేమని గ్రహించిన విపక్షాలు ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నాయని వారుఖండిస్తున్నారు.కొంతకాలంగా సతీష్‌కుమార్‌ను


సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ (ఫైల్)

హుజురాబాద్ నియోజకవర్గ స్థానంలో పోటీకి ఇనలబెడతారని ప్రచారానికి ఒడిగట్టిన విపక్షనాయకులు ప్రస్తుతం హుస్నాబాద్ స్థానం సిపిఐకి బిఆర్‌ఎస్ కేటాయిస్తుందని తప్పుడు ప్రచారనికితెరలేపిందని ఇక్కడి నాయకులు అంటున్నారు. తలతోక ఉన్న వారెవరయినా హుస్నాబాద్‌లో తిరుగలేకుండా గెలిచే అభ్యర్థిని కాదని తెలంగాణలో అధిష్ఠానం వేర అభ్యర్థిని పోటీకి నిలిపి ప్రయోగాలకు పాల్పడుతుందా అని ప్రశ్నస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ రెండుమార్లు అప్రతిహతంగా విజయం దక్కించుకున్న భారత రాష్ట్రసమితి మూడవమారు కూడా దాదాపు రెండు లక్షల మెజారిటీతో హుస్నాబాద్ స్థానాన్ని నిలుపుకుందని లెక్కలు వేసుకుంటున్న తరుణంలో తెలంగాణ విషయంలో ఒక ఎలక్ట్రానిక్ మాధ్యమ చానెల్‌లో రాష్ట్రంలో 28మంది సిట్టింగ్ శాసనసభ్యుల స్థానాలు గల్లంతు అవుతున్నాయని ప్రచారం అవుతున్న నేపధ్యంలో హుస్నాబాద్ స్థానంలో సైతం వొడితెల సతీష్‌కుమార్‌ను మార్చి హుస్నాబాద్ సీటును సిపిఐ పార్టీకి కేటాయిస్తుందని ప్రచారం అవుతున్న నేపథ్యం అనేది అర్థం లేనిదని బిఆర్‌ఎస్ పార్టీతీవ్రంగా ఖండిస్తోంది.హుస్నాబాద్ నియోజకవర్గంలో 2018సంవత్సరంలో కాంగ్రెస్‌పార్టీతో సిపిఐ పొత్తు ఉన్న దరిమిలా హుస్నాబాద్ స్థానంలో సిపిఐ గల్లంతు అయిందనే విషయాన్ని బిఆర్‌ఎస్ గుర్తుచేస్తున్నారు.ఈ పరిస్థితిలో గెలిచే స్థానాన్ని బిఆర్‌ఎస్ పార్టీ ఎలా వదులుకుంటుదని పలువురు బిఆర్‌ఎస్ క్యాడర్ ప్రశ్నిస్తోంది.హుస్నాబాద్ నియోజవరగ్గంలో రెడుమార్లు విజయం సాధించిన వొడితెల సతీష్‌కుమార్ ఇక్కడి ప్రజానీకంలో ఎలాంటి వ్యతిరేకత లేదని క్యాడర్ అంటోంది.హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీష్‌కుమార్‌కు ప్రజల అండతో పాటు చేసిన అభివృద్ధి పనులు ప్రజలతో మమేకం అవుతున్న తీరును చూపుతోంది.కాకపోతే శాసనసభ్యుడు సతీష్‌కుమార్ కొందరితో మాత్రమే ఉంటూ వారి మాటలనే పట్టుకుంటాడని అపోహ ఉంది.ఇదిలా ఉండగా తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీలో వివాదంలో ఉన్న 28మంది శాసనసభ్యుల స్థానాలు గల్లంతు అవుతున్నాయని ఒక టివిచానల్లో ప్రచారం అవుతున్న నేపధ్యంలో కొత్తగూడెం సీటులోని వనమా వెంకటేశ్వరరావును తప్పించడంకోర్టు తీర్పుకు అనుగుణంగా అయివుంటుదని ఇక్కడి క్యాడర్ భావిస్తోంది.అలాగే హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ అఫిడవిట్‌లో తప్పుగా రాసాడని ఆరోపణ ఉన్నట్లు వినికిడి.అయినా ఇది సరిదిద్దుకునే పొరపాటుగానే సతీష్‌కుమార్ వర్గం భావిస్తోంది.ఇదేం పెద్ద సీరయస్ తపప్పుగా వారు భావించడంలేదు. శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్‌ల స్థానాలు సైతం వివాదంలో ఉండటంతో అదునుగా తీసుకుని ఈ తప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు హుస్నాబాద్ బిఆర్‌ఎస్ క్యాడర్ పక్కాగా భావిస్తోంది.ఇలాంటి ఊహాగానాలకు తలొగ్గి హుస్నాబాద్ సీటును సిపిఐ పార్టీకి అప్పగిస్తే ఇక శంకరగిరి మాన్యాలకు వెళ్లినట్లే అవుతుందని హుస్నాబాద్ బిఆర్‌ఎస్ క్యాడర్ తమలో తాము నవ్వుకుంటూ వ్యాఖ్యానిస్తోంది.ఇది కాకుండా తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నిక అనంతరం బిఆర్‌ఎస్ పార్టీ సిపిఐ పార్టీ అధిస్థానంతో రాష్ట్రంలో కేవలం మూడు స్థానాలు శాసనమండలికి కేటాయించనున్నట్లు వినికిడి.కేవలం సిపిఐ అత్యుత్సాహంతో సామాజిక మాధ్యమాల్లో ప్రచాం చేసుకుంటుందని బిఆర్‌ఎస్ వర్గాలు అంటున్నాయి.హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా వొడితెల సతీష్‌కుమార్ రెండులక్షల మెజారిటీ విజయం సాధించి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలంగాణ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

## గుర్తింపు పొందిన పార్టీలతో అదనపు కలెక్టర్ సమావేశం

**దుబ్బాక, ఆగస్టు 5, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయములో దుబ్బాక నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారిని, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలో పోలింగ్ బూతుల రేషనైజేషన్ ప్రక్రియలో భాగంగా తోగుట మండలంలో పిఎస్ సంఖ్య 132 మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళశాల, నర్సింగ్ మండలంలో పిఎస్ సంఖ్య 214 మండల ప్రాథమిక పాఠశాలను ఐకేపి భవనంకు అదేవిధంగా పిఎస్ సంఖ్య 218 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉర్దు భవనంకు స్థానచలము జరుగుతుందని తెలిపారు. మిగతా పోలింగ్ బూతుల వివరాలు యధావిధంగా ఉంటాయని గుర్తింపు పొందిన పార్టీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక తహశీల్దార్ జయంత్, అక్బర్‌పేట తహశీల్దార్ వీరేషం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మెమోరాండం అందజేత**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్‌లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శనివారం మెమోరాండం అందజేశారు.శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో దాదాపు 2050 మంది ఉద్యోగులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని వారందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారందరిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారుడు నాగేష్ తెలిపారు.ఆయనతో పాటు ఎస్ .రవి ఖదీర్,పి. సంజీవ,డి.యాదగిరి,సిద్దులు,తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

## దోమల బారి నుండి రక్షణ కల్పిస్తాం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి**



**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరికి దోమల నుండి పూర్తి రక్షణ కల్పిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.భారీ వర్షాలు కురిసి వెలిసినందున బస్తీలలో ఇళ్ల పరిసరాలలో డ్రైనేజీల వద్ద నిలిచి ఉండే నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణ మందులు పిచికారి చేయించుకున్నట్లు ఆమె తెలిపారు.ముందుగా శనివారం తన వార్డులో దోమల నివారణ మందను పిచికారి చేయడాన్ని ఆమె ప్రారంభించారు.అన్ని వార్డులలో బస్తీలలో ముఖ్యంగా మురికివాడలు చిన్న చిన్న గల్లీలలో వీటిని తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.సీజనల్ వ్యాధులు కూడా ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని సుష్మామహేందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్,పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం



నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ శాలువతో సన్మానిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్,

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :**
నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు శనివారం నాడు బంట్వారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆయనకు స్వాగతం పలుకుతూ అయనకు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాములుయాదవ్ మాట్లాడుతూ. రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు ఖాజాపాష, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలు



**తాండూరు టౌన్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో శనివారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికల పోటీ నిర్వహించారు.అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు ,ఉపాధ్యాయులు,డైరెక్టర్ మణిమాల,పాఠశాల ప్రిన్సిపాల్ శివలీల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాఠశాలలో మొత్తం 17 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా అందులో విజేతగా మురళీ మనోహర్ రెడ్డి మొదటి స్థానంలో 67 శాతం ఓటింగ్‌తో గెలుపొందాడు.రెండవ స్థానంలో వైష్ణవి 45శాతం ఓటింగ్‌తో నిలిచింది.ఈ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందచడే కాకుండా విద్యార్థి దశ నుండే నాయకత్వ విలువలు తెలుసుకుని మంచి నాయకులుగా తయారవుతారని డైరెక్టర్ మణిమల,ప్రిన్సిపాల్ శివలీలలు పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న మనిషిని ఆదుకోవడం ముఖ్యం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు**

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త;**
అధికారం ముఖ్యం కాదని అపదలో ఉన్న మనిషిని అదుకోవడం ముఖ్యమని బంట్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిములు అన్నారు. శనివారం నాడు బంట్వారం మండల కేంద్రంలో సల్బాత్తాపూర్ గ్రామానికి చెందిన మొండి అనందం, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడని అన్నారు. అనందం వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ఇవ్వడంతో వారికి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, అయన వెంట సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు,పురుషోత్తంరెడ్డిలు,

# గెలుపులో యువజన కాంగ్రెస్ కీలకం కావాలి

**-కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



యువజన కాంగ్రెస్ సమావేశంలో కరపత్రాలను విడుదల చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు5, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శతాబ్ద చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే కట్టుబడి ఉంటాయన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరు కాగా, సమావేశానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగాలన్నారు. ఎన్నికల హామీలను గడపగడపకు చేర్చి ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తే కాంగ్రెస్ పార్టీ సులువుగా విజయం సాధిస్తుందన్నారు. రెండు ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, దేశ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతోనే రాష్ట్రంలో చేరికలు జరుగుతున్నాయని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు గుజ్జల మహేశ్, శ్రీరాములు, అండేకర్ రాజశేఖర్, దళపతిగౌడ్, జంగయ్యగౌడ్, శివ, భానుకిరణ్, శ్రీపతి, గౌని సురేష్‌గౌడ్, నవీన్, అభినవ్, రమేశ్, వసురాం, ఆంజనేయులు, ఇమ్రాన్, మల్లేశ్, సైదులు, గణేశ్, చందుహాజన్, సురేష్‌నాయక్, శివ, రాజేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్

**-వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొండాపూర్ గోపాల్ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులపై మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు, కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి,తట్టెపల్లి యంపిటిసి శంకర్ మాట్లాడుతూ కోహీర్ శ్రీనివాస్ రాజకీయ వ్యభిచారీగా పార్టీలు మారుస్తు కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. రుణమాఫీ, పెన్షన్, రైతుబంధు, డబుల్ బెడ్ రూంఇండ్లు, నిరుద్యోగ భృతి తదితర విషయాలలో కేసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. పెద్దేముల్ మండలం కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటని, ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్న యంపిపి, యంపిటిసిలు కాంగ్రెస్‌లో గెలిచివారేనని అన్నారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు,పావల వడ్డీ రుణాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులను,పీల్డ్ అసిస్టెంట్లను తీసివేయడం మళ్లి వారిని విధుల్లోకి తీసుకోవడం దీనికోసం బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేయడంలో అర్ధమేముంది అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, డివై నర్సిములు, బోయిని అంజిలయ్య, గోపాల్, ఆర్.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# హైకోర్టు తీర్పు హర్షణీయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

**యాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త**
ఫార్మా రైతుల పక్షాన హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తెలిపారు. శనివారం యాచారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేస్తామని నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా మొదటగా రైతులను చైతన్యం చేసి పోరాడింది సిపిఎం పార్టీయేనని స్పష్టం చేశారు. విషం చిమ్మే విషతుల్య కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం సాగించామన్నారు. ఒకవేళ భూసేకరణ చేస్తే 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. చట్టం ప్రకారం రైతులకు వర్తించే నిబంధనలను అమలు చేయాలన్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వరకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లోని నిబంధనలు అమలు చేయకుండా రైతులకు మోసం చేసి భూసేకరణ చేశారని, రైతుల పక్షాన ఉద్యమించిన సిపిఎం నాయకులను ప్రభుత్వం కక్ష కట్టి జైలులో పెట్టారన్నారు. అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారన్నారు. ఏదేమైనా ఫార్మా రైతులకు న్యాయం చేయాలని వారి పక్షాన ఎర్ర జెండా అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులందరికీ పరిహారం ఇచ్చి, పునరావాసాన్ని కల్పించాలని ఆయన డి మాండ్ చేశారు. హై కోర్టు తీర్పు రైతుల పక్షాన రావడాన్ని సిపిఎం స్వాగతి స్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మధు సూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు, నానక్‌నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, తావునాయక్, ఫౌలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన జీవితం అంకితం

**-తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేసా**
**-మాజీ డిసిసిబి చైర్మెన్ లక్ష్మారెడ్డి**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
ప్రజలకు సేవ చేసేందుకు తన జీవితం అంకితం చేస్తానని మాజీ డీసిసిబి చైర్మెన్, ప్రస్తుత పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి సహకార సంఘంలో రైతులతో కలిసి ఆయన వరుసలో నిలబడి యూరియ సంచులు తీసుకున్నారు. ఈ సందర్బంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను చైర్మెన్ అయిన, రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని అందుకు రైతులతో కలిసి యూరియ సంచులు తీసుకున్నానని అన్నారు. తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషిచేసానని, ఇంకా కృషిచేస్తానని అన్నారు.నూతన కార్యాలయముతో పాటు సహకార సంఘంలో ఎరువుల నిల్వకోసం పెద్ద గోదాము నిర్మించామని గుర్తుచేశారు.అంతేగాకుండా రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో వారికి అందజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం యూరియ కొరత ఉన్న ఇప్పటి వరకు 500 టన్నుల పైగా తెప్పించి రైతులకు సరఫరా చేసామని అన్నారు. మునుముందు కూడా రైతులకు కావలసినంతా ఎరువులను తెప్పించి వారికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు లేనిదే రాజ్యము లేదని, అందుకు రైతుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేస్తానని అన్నారు.



యూరియ సంచులను మోస్తున్న పి.లక్ష్మారెడ్డి

**ఎమ్మెల్యే బరిలో ఉంటా : మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి**
రానున్న అసెంబ్లి ఎన్నికలలో తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని మాజీ డిసిసిబి చైర్మెన్, ప్రస్తుత తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.బిజెపి పార్టీ టికెట్ ఇచ్చిన, ఇవ్వకపోయిన తాను తాండూరు అసెంబ్లి స్థానానికి ఎమ్మెల్యేగా పోటి చేస్తానని అన్నారు. గతం నుంచి ఇప్పటి వరకు తనకు ప్రజాదరణ ఉన్నం దున రెండు సార్లు సర్పంచ్‌గా, రెండు సార్లు పిఏసిఎస్ చైర్మెన్‌గా, డీసిసిబి చైర్మెన్ గా, తాండూరు మునిసిపల్ చైర్మెన్‌గా విజయం సాధించానని అన్నారు. ప్రజల ఆదరణకు తనకు ఉందని వారి మద్దతుతో ఎమ్మెల్యేగా పోటిచేస్తానని స్పష్టంచేశారు.

## పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలి

**-ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు**



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు త్రాగించాలని ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు తప్పనిసారిగా 6, నెలలు వరకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లికి అదనపు ఆహారంతో పాటు 2, సంవత్సరాలు వరకు తల్లిపాలు తాగించాలని అంగాన్‌వాడీ కార్యకర్తలకు బాలింతలకు, గర్బిణీలకు సూచించారు. తల్లిపాలల్లో వ్యాధి నిరోదక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగిన వారిలో జ్ఞాపక శక్తి అధికంగా ఉండటంతో పాటు శరీర ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగని వారిలో తరచూ వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుదన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రసన్న, అక్షరభ్యాసం చేయించారు,ఈకార్యక్రమంలో కోట్‌పల్లి గ్రామ సర్పంచు నక్కల విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, వైద్యాధికారి గీత, గర్బిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికలు, అయా గ్రామాల అంగాన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అనాధ కుటుంబాలకు ఆర్థిక సహాయం

**బొంరాస్‌పేట్,ఆగస్టు5,ప్రభాతవార్త ః**
కిసాన్‌బంధు సతీష్,స్నేహ సౌజన్యంతో టీవివి రాష్ట్రకార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందిన అనాధ కుటుంబాలకు ఆర్థికసహాయంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబలలో పెద్దను కోల్పోయిన భాగ్యలక్ష్మికి పదివేల రూపాయల ఆర్థికసహాయంను అందించడం జరిగిందని,గత మూడు సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వారు తెలిపారు.అనాధ కుటుంబాలకు సేవచేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనిల్‌కుమార్,గౌరారం గోపాల్,శ్రీనివాస్,అనిత ఠాకూర్, శ్రీప్రియ, సునీత, విజయలక్ష్మి,సీఆర్‌పిలు,ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపరచాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్,ఆగష్టు 5, ప్రభాతవార్త:**
రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, వికారాబాద్ జిల్లా సర్వ సభ్య సమావేశం శనివారం పట్టణంలోని శ్రీ సాయిరాం ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశములో జిల్లా రెడ్ క్రాస్ సొసైటి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ గా సాయి చౌదరి, వైస్ చెర్మన్ గా సత్యన్నారాయణ గౌడ్, కోశాధికారిగా డాక్టర్ గంట దాలి నాయుడు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బసవేశ్వర్, డాక్టర్ సాయి ప్రత్యూష్ గౌడ్, వేణుగోపాల్, అంబాదాస్ ల ు ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శంకరచారి, జిల్లా సహకార సొసైటి సీనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవే లక్ష్యం .!

**- రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న శుభప్రద్ పటేల్.

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
సామాజిక సేవే లక్ష్యంగా ఎస్ఎస్‌పి చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉచితంగా నోట్ బుక్స్‌ను అందజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా గతంలో కళాశాల మైదానంలో ఈవ్‌టీజింగ్ సమస్యను పరిష్కరించిన శుభప్రద్ పటేల్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు, నాయకులు ముస్తఫా పటేల్, అబిద్ చౌష్, యువసేన సభ్యులు భాను ప్రసాద్, కుర్వ బాలు, శ్రీశైలం, బాలు గౌడ్, రాము గౌడ్, నరేష్ గౌడ్, సచిన్, విజయ్, చందు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణానికి భూమిపూజ



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణం కొరకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
పాఠశాల స్థాయిని బట్టి ప్రభుత్వం టీచర్లను నియమించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరినవలభిస్తుందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల పరిషత్ నిధులతో నిర్మించే అదనపు గదికి ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తరగతులను బట్టి ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించడం లేదని అన్నారు. బీద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆటాలడటం సరికాదని అన్నారు. ఈ కారక్రమంలో సర్పంచ్ ఏనుగు కావేరి, గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, వామన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్.

**బొంరాస్‌పేట్,కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త ః**
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నివాసంలో వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్ బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన సుమలత తండ్రి నర్సింలు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో పొందుతున్న వారికి 2లక్షలు,కొడంగల్ మండలం అప్పాయిపల్లికి చెందిన గుండమ్మ 2లక్షల 50వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.ముఖ్యమంత్రి సహయనిధి నిరుపేదలకు కొండంత అండ అన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త ః**
ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా యువసేన ఫ్రెండ్స్ అధ్వర్యంలో 6వ తేది ఆదివారం నాడు ఉదయం 10గంటలకు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్య అథితులుగా శ్రీరామ్ జేసిజే కొడంగల్, డా,,రవిశంకర్ డిజీఎచ్,ప్రారంభకులుగా డా,,రవీంద్రయాదవ్ డిప్యూటీ డిఎంఎచ్ఓ,డా,,సాకేత్,రాములు సిఐ,డా,,బస్వరాజ్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.యువకులు అధికసంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని అన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

**బెజ్జంకి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు శానగొండ ప్రవీణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అన్ని వర్గాలకు పూర్తి స్థాయిలో అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఓట్ల కోసం పేద ప్రజలకు చేత గాని హామీలు ఇస్తూ మోసం చేయడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, నాయకులు రొడ్డ మల్లేశం, కొంకటి రాములు, గూడెల్లి శ్రీకాంత్, శంకర్, దోనే వెంకటేశ్వరరావు, మహేందర్, లింగం, రాజు, రాజేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

**బెజ్జంకి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల నూతన తహశీల్దార్‌గా నల్లా వెంకటరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా శనివారం మండల కో-ఆప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దుంబాల రాజమహేంద్రరెడ్డిలు తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను వారు శాలువతో సత్కరించారు.

## ఎన్‌హెచ్ఆర్‌సి చేర్యాల మండల కమిటీ ఎన్నిక



నియామకం పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**చేర్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి చేర్యాల మండల కమిటీని శనివారం జిల్లా అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. మండల కన్వీనర్‌గా నాగరాజు, కో-కన్వీనర్‌గా పుల్లని వేణు, మండల అధ్యక్షులుగా పల్లెపాటి రవి యాదవ్‌లను ఎన్నుకొని జిల్లా అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి నియామకం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీ నీతి ఆయోగ్ ద్వారా ఆమోదం పొందిన సంస్థ ప్రతి పత్రి కలిగి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఉద్భవించిన సంస్థ అన్నారు. ఈ సంస్థ బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పని చేస్తామని ఎన్‌హెచ్‌ఆర్‌సి లక్ష్యం కోసం పేద ప్రజల పక్షాన ముందుండి జిల్లా అధ్యక్షునికి ఎల్లా వేళా సహకరిస్తూ సంస్థ యొక్క నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు.

## చేర్యాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చేర్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని 5వ సెంటర్ బండపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, ఎఎన్ ఎం, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ రమ్యపాల్గొన్నారు.

## సంపద వనాన్ని పరిశీలించిన ఎంపీడీవో, ఏపీవో



నాటిన మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఏపీవో మహిపాల్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం సంపద వనాల ప్రాంతాన్ని ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఏపీవో మహిపాల్‌రెడ్డిలు సందర్శించి, పరిశీలించారు. అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ, బృహత్ పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి రెడ్డి శివ్వయ్య, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**తొగుట, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బంజారుపల్లిలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వెంకయ్యగారి పోచయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టి.కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గ నాయకులు కత్తి కార్తీకగౌడ్ శనివారం బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భాస్కర్, ఎం.డి. అజ్జర్, దేవిరెడ్డి, కర్నల్ శ్రీనివాస్‌రావు, సత్తు అశోక్‌రెడ్డి, ఐరేని సాయి తేజగౌడ్, ఫారూఖ్, ఐలయ్య, అదిల్ పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత హుండీ లెక్కింపు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పటేల్ పుర వీధిలో గల శ్రీ సంతోషిమాత దేవాలయం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. మార్చి 29 నుండి ఆగస్టు 5 వరకు ఆలయంలోని హుండీలలో ఆదాయాన్ని లెక్కించగా రూ.1,74,501 వచ్చినట్లు ఆలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. భక్తుల నుండి వచ్చిన వెండి, బంగారు వస్తువులను తిరిగి హుండీలోనే పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.విశ్వనాథ్‌శర్మ, ధర్మకర్తలు చకిలం అమర్, గాడిగోని సత్యంగౌడ్, కొమురెల్లి కళ్యాణ్, శకం మధుసూదన్‌శర్మ, గరిపల్లి సువర్ణ, పూజారి రాధాకృష్ణ, సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చిన్నగుండవెల్లి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వర్షా కాలం సీజనల్ వ్యాధులు సోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ శాఖ కమిషనర్ హరిచందన, డాక్టర్ రవినాయక్‌లు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొంటూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమాదేవి, ఫార్మసిస్టు రష్ప రమేష్, జిల్లా మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఉన్నత పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కొత్త బ్రాండ్ ప్రచారం విడుదల

విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో వి‌బ్రాండ్ వర్మలైఫ్ డిజైన్ వెనుకకున్న ఆలోచన ఆధారంగా కొత్త బ్రాండ్ ఫిల్మ్ విడుదల చేసింది. ప్రచారం దాని ప్రయోజనం కోసం బ్రాండ్ నిబద్దతను స్థాపించింది. రెండున్నర నిమిషాల గల ఈ వీడియోలో మనం ఇష్టపడే వారితో కనెక్ట్ అవ్వడానికి వివోలో సహాయపడుతుందని దాని సరళీకృత సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ ప్రేమను వ్యక్తీకరించడానికి వీలుకల్పిస్తుంది.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ మత్స్యకార రాష్ట్ర కార్యదర్శిగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామకం

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఆగస్టు 5, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మత్స్యకార రాష్ట్ర కార్యదర్శిగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ శనివారం నియామక పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిట్టపల్లి గణేస్ ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన శ్రీనివాస్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ సర్కారుకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్, సహకరించిన ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్‌గౌడ్, టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు దేవులపల్లి యాదగిరి, డాక్టర్ లక్కరసు సూర్య చంద్రవర్మ, చెలికాని యాదగిరి, బంక చిరంజీవి యాదవ్,తుమ్మల శ్రీనివాస్, అర్జున్, కనకరాజు, అజ్జు యాదవ్, సామల సంతోష్, బాల్‌రాజు, అంతగిరి చంద్రశేఖర్, అంకర్ మధు, రాకేష్, బైరి సాయి, అనరాజు నాగరాజు, మున్న, ముర్షద్, కుమార్, జావిద్‌లు పాల్గొన్నారు.

## చర్లఅంకిరెడ్డిపల్లి ముంపు బాధితులకు న్యాయం చేయాలి



తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), అగస్టు 5, ప్రభాతవార్త :** గత 6 యేండ్లుగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉప సర్పంచ్ జేల్లా రవీందర్, మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పర్శరాములు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ ఎస్సీ కాలనీ వాసులు గత 6 యేండ్ల నుంచి వర్షా కాలం వచ్చిందంటే ముంపుకు గురువుతున్నారని బాధితులకు న్యాయం చేయాలని కోరుతు శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సర్వే చేయకుండా గత నెల 31న 25 మందితో కూడిన లిస్టను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం సరికాదన్నారు. గ్రామంలో ముంపుకు గురువుతున్న ప్రతి కుటుంబాన్ని సర్వే చేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రతి కుటుంబానికి 2 గుంటల స్థలం కేటాయించి ఇండ్ల నిర్మాణం కోసం చింతమడక లాగా రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శేఖర్‌గౌడ్, భూమేష్‌గౌడ్, నాగరాజు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, శంకర్‌బాబు, పర్శరాములు, తిరుపతి, రవీందర్, చంద్రం, విష్ణుమూర్తి, రాజు, కనకయ్య, రాజు, బాధితులు లిలవ్వ, బాబు, విష్ణు, ఎల్లవ్వ, లక్ష్మీ, పద్మ, చంద్రయ్య, లలిత, అనిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఆర్టీసి కార్మికుల ధర్నా, నిరసన

**నర్సాపూర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని గవర్నర్ ఆమోదించక పోవడంతో శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసి బస్ డిపో వద్ద కార్మికులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బస్సులను డిపో కే పరిమితం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసి సిబ్బంది మాట్లాడుతూ దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లు గవర్నర్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆర్టీసి కార్మికుల సమస్యలను రాజకీయం చేసి పొట్ట కొట్టోద్దని హెచ్చరించారు. ఆర్టీసి కార్మికులకు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు, ఈకార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది శ్యాంసుందర్‌గౌడ్, శేఖయ్య, వెంకట్‌గౌడ్, మహిళా సిబ్బంది తదితరులున్నారు.

## అసెంబ్లీ సందర్శనకు వెళ్లిన జిల్లా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం

**సిద్దిపేట రూరల్, అగస్టు 5, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు అసెంబ్లీ సందర్శనకు ఫోరం అధ్యక్షులు ఎం.పూర్ణచందర్‌రావు, కార్యదర్శి వేణుమాధవ్, గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బయలు బస్సులో బయలు దేరి వెళ్లారు. బస్సును బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదారాబాద్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి అనంతరం అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అసెంబ్లీలో జరిగిన ప్రత్యక్ష సంభాషణలు విని అ చర్చను పాఠశాలలో విద్యార్థులకు వివరించడానికి ఉపాధ్యాయులంతా సన్నద్దులు కావడం జరిగింది. పట్టణ ప్రగతి, గ్రామీణ అభివృద్ధి ప్రగతిపై చర్చను ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు వీక్షించారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డిలకు జిల్లా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన తాడెం లక్ష్మయ్య అనారోగ్యం కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## డాక్టర్ పైనం వెంకటేష్‌కు ఘన సన్మానం

**వర్గల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** డాక్టరేట్ బిరుదు పొందిన వర్గల్ మండల పిఎసిఎస్ డైరెక్టర్, గురుస్వామి, అయ్యప్ప క్షేత్ర ధర్మకర్త పైనం వెంకటేష్‌ను నాచగిరి ఆలయం వద్ద పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పైనం వెంకటేష్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అట్ల రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, మద్దికుంట కృష్ణమూర్తి, వేణురెడ్డి, టేకులపల్లి రవీందర్‌రెడ్డి, మంకి రామచంద్రం, ఆనంద్, శ్రీరాములు, యాదగిరి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి స్వంత స్థలం విరాళం

**శివ్వంపేట, ఆగస్టు5 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలో నూతనంగా ఏర్పడిన లచ్చిరెడ్డిగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయానికి నూతనంగా భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాంపల్లి మల్లారెడ్డి రెండు గుంటల తన స్వంత స్థలాన్ని గ్రామ పంచాయితీకి స్వాధీనం చేశారు. మండల తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, సర్పంచి ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచి రాంపల్లి రాంరెడ్డి సమక్షంలో గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణానికి స్థలం అప్పగించడం జరిగింది. స్థలం విరాళంగా అందించిన రాంపల్లి మల్లారెడ్డిని తహశీల్దార్ శ్రీనివాస్‌చారి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూములకు రెక్కలొచ్చి ధరలు అమాంతం పెరిగిపోతున్న నేటి తరుణంలో గ్రామాభివృద్ధ కోసం తన స్వంత స్థలాన్ని అందించిన మల్లారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం అందించిన రాంపల్లి మల్లారెడ్డికి లచ్చిరెడ్డిగూడెం గ్రామస్థుల తరపున, గ్రామ పంచాయితీ పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచి రాంపల్లి రాంరెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవర్ కిషన్, సీనియర్ నాయకులు కుమార్, మహిపాల్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వెల్దుర్తి, ఆగస్టు5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గ్రామ పంచాయితీ పరిధిలో గల పెద్దమ్మగడ్డ తండాను శనివారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ సందర్శించారు. పెద్దమ్మగడ్డ తండాలో ఇటీవల అక్షర అనే 10 సంవత్సరాల చిన్నారి బాలిక అనారోగ్యంతో రోడ్డు సరిగ్గా లేక ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్, అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డిలు పెద్దమ్మగడ్డ తండాను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారి అక్షర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లంబాడి తండాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెపుతున్నప్పటికీ పెద్దమ్మగడ్డ తండాకు అంబులెన్స్ రాలేని పరిస్థితి దాపురించిందన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్వంత డబ్బులతో రోడ్డు మరమత్తులు చేయించడం జరిగిందని అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం

**వెల్దుర్తి, ఆగస్టు5 ప్రభాతవార్త:** విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని డీఆర్‌పీ రామకృష్ణ సూచించారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం డీఆర్‌పీ రామకృష్ణ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా, గణిత సామర్థ్యాల కోసం నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గణితంపై ఉన్న భయాలను తొలగిస్తూ సరళ పద్ధతిలో గణితం ఎలా బోధించాలో శిక్షణలో ఉపాధ్యాయులు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాఠ్యప్రణాళికలను అందజేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సాంబయ్య, తెలుగు డీఆర్పీ సంగమేశ్వర్, మండల ఆర్పీ నవీన్‌కుమార్, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, ఆగస్టు 5.ప్రభాతవార్త:.** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోశనివారం పురస్కరించుకొనిశ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం భక్తులు అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ,హనుమాన్ దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ గురు స్వామి, గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, గ్రామ పెద్దలు బిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, మాణయ్య, అంజయ్య, సత్యనారాయణ, మొగులయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు

**దుబ్బాక, ఆగస్టు 5, ప్రభాతవార్త:** డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అని దుబ్బాక మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, సిడిపిఓ చంద్రకళ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక పట్టణంలో 14వ అంగన్‌వాడి సెంటర్‌లో గర్భిణీలకు శ్రీమంత ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధులుగా దుబ్బాక మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డిలు హజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా తల్లులందరికీ బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. సాధరణ కాన్పు అయిన, ఆపరేషన్ అయిన సరే గంట లోపు పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లి పాల వలన పిల్లలో రోగనిరోధక శక్తి అభివృద్ధి చెంది పిల్లలు ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉంటారన్నారు. పిల్లలకు ఆరు నెలలు నిండేంత వరకు తల్లిపాలు తప్ప మరే పాలు పట్టవద్దన్నారు. ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటుగా ఘనాహారం ఇవ్వడం ప్రారంభించాలన్నారు. తల్లి పాలతో పిల్లలు ఆరోగ్యంగా, తెలివిగా, చురుకుగా ఉంటారన్నారు. అమ్మపాలు అమృతం డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే నినాదంతో 2023 సంవత్సరం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్లు వెంకట ప్రసాద్, రాము, దుబ్బాక బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సిబ్బంది సుధారాణి, జిల్లా మహిళ సాధికారత కేంద్రం వాసవి, నాగరాజు, పద్మ, లావణ్య, ప్రాధానోపాధ్యాయురాలు మాలతి, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

**మర్కుక్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండలకేంద్రం మర్కుక్‌కు ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌రావును భవానందపూర్ గ్రామ సర్పంచ్ నాగరాజు ముదిరాజ్, వర్ధరాజ్‌పూర్ సర్పంచ్ ప్రవీణ్, కాశిరెడ్డిపల్లి సర్పంచ్ స్వరూప మల్లేశంలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రెవెన్యూకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా మావంతు సహకరిస్తామని, భూ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టి మండలాన్ని జిల్లాకు ఆదర్శంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యరేఖ, ఆర్ఐ నర్సింలు, హరీష్, రెవెన్యూ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిసిఎస్ అధికారులపై పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆగ్రహం

**రాయపోల్,ఆగస్టు5 ప్రభాతవార్త :** ఉమ్మడి దౌల్తాబాద్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు రాయపోల్ మండల రైతులకు రుణాలు ఇవ్వడంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ చిన్న చూపు చూస్తున్నారని రాయపోల్ మండలం నుండి వైస్ చైర్మన్‌గా ఉండి రైతులకు న్యాయం చేమలేకపోతున్నానని పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు ఒకే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉంది. మిగితా బ్యాంకులతో పోల్చుకుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలుమంజూరు చేయడం జరుగుతుందన్నారు.రైతులకు రుణాలు ఇవ్వడంలో దౌల్తాబాద్ మండలం రైతులకు రుణాలు ఒక విధంగా, రాయపోల్ మండల రైతులకు ఒక విధంగా రుణాలు ఇస్తూ లేనిపోని నియమ నిబంధనలు పాటిస్తూ రైతులను బ్యాంకు చుట్టూ తిప్పించడం కాకుండా డబ్బులు వృథా చేపిస్తూన్నారని అన్నారు.ఒక రైతు వ్యవసాయ రుణం తీసుకోవాలంటే వాటికి సంబంధించిన పత్రాలను బ్యాంకు అధికారులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆపత్రాలు తీసుకోవడానికి పిఎసిఎస్ బ్యాంకు అధికారులు రైతులను రోజుల తరబడి తిప్పడం తీరా పత్రాలని తీసుకున్న తరువాత రాయపోల్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరుమీద రైతు భూమిని రిజిస్ట్రేషన్ చేయించాలని తిరకాసు పెడుతున్నారన్నారు. రైతు పెద్ద మొత్తంలో రుణం తీసుకోవాలంటే ఇతర బ్యాంకులలో భూమి మాట్‌కెజ్ రిజిస్ట్రేషన్ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, కానీ దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో మాత్రం వ్యవసాయ రుణాలు కూడా భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తేనే రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులకు ఇబ్బందులు కాకుండా రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలలో కూడా యూరియా ఎరువుల దుకణాలు ఏర్పాటు చేసి రైతులకు ప్రైవేట్ ఫర్టిలేజర్ దుకాణాల కంటే తక్కువ ధరకు అందించడం జరిగిందన్నారు.ప్రస్తుతం రాయపోల్ మండలంలో గతంలో లాగే యూరియా దుకాణాలు ఏర్పాటు చేసి రైతులకు మసాలా అందించాలని పలుమార్లు చెప్పిన ఏర్పాటు చేయక రైతులకు సహకారం అందించడం లేదన్నారు.సిఎం కేసిఆర్ రైతు పక్షపాతిగా రైతుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు ప్రవేశపెట్టి రైతు బాంధవుడిగా కీర్తించబడితే క్షేత్రస్థా యితో దౌల్తాబాద్ ఉమ్మడి మండలంలో మాత్రం సిఎం కేసిఆర్ లక్ష్యాన్ని నెరవేర్చ కుండా ప్రాథమిక వ్యవసాయ సంఘం రాయపోల్ మండల రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. రైతులు వ్యవసాయ రుణాలు కావలంటే ప్రాథమిక వ్యవసాయ సంఘం బ్యాంకు చుట్టూ రోజుల తరబడి తిరిగి తిరిగి డబ్బులు, సమయం వృధా చేసుకున్న రుణాలు పొందలేకపోతున్నారని అన్నారు.ఈ వివక్ష సారది కాదని అధికారులను హెచ్చరించిన తీరు మారడం లేదని అన్నారు.వెంటనే రాయపోల్‌కి వేరుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని వారన్నారు. రాయపోల్ మండల రైతులకు న్యాయం చేయకపోతే పిఎసిఎస్ వైస్ చైర్మన్‌పదవికి రాజీనామా చేయడానికి సిద్దమని వారన్నారు.

## ఘనంగా ముగిసిన గో కార్ట్ రేసింగ్ పోటీలు

**నర్సాపూర్, అగస్టు 5.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ విభాగంతరపున జాతీయ స్థాయి ఐపెక్ 2023 కార్యక్రమాన్ని ఘనంగా ఈ నెల 3, 4, 5 తేదీలల్లోమూడు రోజులు గోకార్ట్ రేసింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు.మొదటి రోజు గో కార్టను ప్రారంభ వేడుకలను, వాహనాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. రెండవ రోజు వాహనాల పనితీరును తనిఖీ చేశారు.ఇందులో బాగంగా వాహనాల బ్రెక్ టెస్ట్,అక్సెలరేషన్ టెస్ట్ , ఆటో క్రాస్, స్కిడ్ ప్యాడ్ టెస్టులు తనికీలునిర్వహించారు.చివరి రోజున శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతితిగా స్కెటరి ఆదిత్య విస్సం హజయ్యారు. ఈ రోజున గోకార్టలో బాగగంఠ ఎవండ్యూరెన్స్ టెస్ట్ నిర్వమించారు. ఈసందర్బంగా సెక్రటరీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ విధాయరుథలు పట్టదలగా చదివితే కోర్స్ బ్రాంచీల్లోను తమ ప్రతిభ చూపొచ్చన్నారు.ప్రస్తుతం మెకానికల్ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికలన ఇంజనీరింగ్‌లక మంచి బవిష్యత్తు ఉందన్నారు. ఎండ్యూరెన్స్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారు గో కార్ట్ రేసింగ్ లోపాల్గొని గెలుపొం దిన వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఆదిత్య విస్సం, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ప్రిన్సి పాల్ సంజయ్ దూబె, కన్వీనర్ డాక్టర్ డివి రాజు,డీన్ మురళీకృష్ణ,రాయుడు, వరుణ్, హోడిలు మెకానికల్ ఇతర హెచ్ఓ డిలు అధ్యాపకులు, మేనేజర్ బాపిరాజు కళాశాల సిబ్బంది, విధ్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో గాయపడ్డ మహిళ

**హుస్నాబాద్,ఆగస్టు5,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు ప్రాంతంలో సిద్దిపేట బస్‌డిపోకు చెందిన ఆర్టీసి బస్‌నుండి దిగిన మహిళ మర్యాల భారతవ్వ ప్రమాదవశాత్తు బస్‌దిగుతూ టైరు కింద పడింది.ఇది గమనించని బస్‌డ్రైవర్ ముందుకు కదిలించగా ఆమె పాదంపై నుండి బస్‌టైర్ పోవడంతో కాలిక తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన భారతవ్వను ఆసుపత్రికి తరలించి హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు చోరీ

**హుస్నాబాద్, ఆగస్టు5,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి సమయంలో రెండు ద్విచక్రవాహనాలను దొంగలు ఎత్తుకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది.ఇందులో ఒక ద్విచక్రవాహనం మోడల్‌స్కూల్ సమీపంలో కందపడేసి ఉండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటన బస్‌స్టాండ్ ప్రాంతంలో జరిగింది. ఈ బైక్ కోహెడ మండలానికి చెందిన వడ్డేపల్లి ప్రవీణ్‌కు సంబంధించినదని సమాచారం.మరో ద్విచక్రవాహనం మల్లెచెట్టు సమీపంలో జరిగింది.ఇది ఠాకూర్‌నర్సింగ్ అనే వ్యక్తికి చెందినది.ఈ వాహనం గల్లంతయి ఇంతవరకు దొరకలేదు.సిసి కెమెరాలు పరిశీలించగా ఆ ప్రాంతంలో సిసి కెమెరాల్లో ఈ దొంగతనం రికార్డు కాలేదు. సిసికెమెరాలకు మరమ్మత్తులు చేయాల్సి ఉందని తెలిసింది.అలాగే మల్లెచెట్టు ప్రాంతంలోని రహదారిలో ఎలాంటి సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా పోలీస్‌యంత్రాంగం దీనిపై దృష్టి సారించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇంటింటికి మొక్కలు నాటుకోండి

**హుస్నాబాద్‌రూరల్,ఆగస్టు5,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటుకుని పర్యావరణా నికి తోడ్పాటునందించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకు లరజితవెంకన్న పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం శనివారం నాడు పట్టణంలోని 15,16వార్డుల్లో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీని వాసరెడ్డి, కౌన్సిలర్ జనగామ రత్నమాలరవిందర్‌రావు,కమిషనర్ రాజశేఖర్,ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ రవికుమార్,మెప్మారిసోర్స్ పర్సన్ సరిత,హరితహారం సూపర్‌వైజర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ ముందు సెకండ్ ఎఎన్‌ఎంల నిరసన ప్రదర్శన

**సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 5,ప్రభాతవార్త:** తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని ధర్నాకు వెళుతున్న నిరసనకారులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ శనివారం సంగారెడ్డిలోని జిల్లా కార్యలయం ముందు సెకండ్ ఎఎన్ఎంలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గత పదిహెను సంవత్సరాలుగా పనిచేస్తున్నాప్పటికి పర్మినెంట్ చేయడంలేదని వారు ఆరోపించారు.కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి బి.ప్రసాద్,శ్యామల, శ్రీలత రోసి, మేఘన,సుజాత లతా,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

**హత్నూర ఆగస్టు 5,ప్రభాతవార్త:** అతివృష్టివల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని హత్నూర మండలం గోవింద్‌రాజ్‌పల్లి గ్రామరైతులు ప్రభుత్వాన్ని కోరతున్నారు. గ్రామానికి సమీపంలోగల కొన్యాల చెరువు ఆలుగు పెంచడంవల్ల ఎగువకు ఉన్న సుమారు 30ఎకరాలలో పంటనీటి మునిగిందని అన్నారు. చెరవు అలుగు పెంచవద్దని అప్పట్లో చెప్పన వినకుండా పెంచడంవల్ల 2009సంవత్సరంలో, ఈసంవత్సరంలో రైతులు నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, పెంచిన ఆలుగు ఎత్తును తగ్గించాలని వారు కోరుతున్నారు.

## రాగి జావాతో విద్యార్థులకు ఆరోగ్యం

**చిన్నశంకరంపేట,ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాగిజావాతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని రుద్రారం గ్రామ సర్పంచి మంచాల లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల పరిది రుద్రారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాగిసంకటి జావాను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులకు రక్తహీనత లేకుండా రోగనిరోధక శక్తి పెరిగేందుకు తయారు చేసిన రాగిజావాను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ బహుకరణ

**చిన్నశంకరంపేట,ఆగస్టు 5, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని మూడవ అంగన్‌వాడి కేంద్రానికి శనివారం టివిని డాక్టర్ శ్రీధర్ బహుకరించిన టీవీని శనివారం డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి చేతుల మిదుగా అందించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన డాక్టర్ శ్రీధర్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, పట్టణంలో బస్టాండ్‌ను కూడ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం టీచర్ నాగరాణి,కోడూరి నరేష్‌గౌడ్,వనజ, దత్తు,కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక ఫైల్ ఫోటో 1: ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

## రామక్కపేట గ్రామాన్ని సందర్శించిన దుబ్బాక ఎస్ఐ

**దుబ్బాక, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఇటీవలే నూతనంగా దుబ్బాక ఎస్ఐగా బాధ్యత చేపట్టిన గంగరాజు విధి నిర్వహనలో భాగంగా దుబ్బాక మండల పరిధిలో రామక్కపేట గ్రామాన్ని శనివారం సందర్శించారు. గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, ఎంపిటిసి సంగెపు శోభ స్వామి, గ్రామ పెద్దలు ఎస్ఐని గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చిని ఎస్ఐ గంగరాజు, ఇంచార్జ్ ఎస్ఐని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### వరి పంటలను పరిశీలించిన ఏఓ

**వర్గల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని మజీద్‌పల్లి, వేలూరు, అంబర్‌పేట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి శేషశయన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరి పంటలో ఆశిస్తున్న కాండం తొలుచు పురుగు నివారణకై తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఓ శేషశయన మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు నివారణకు సకాలంలో చర్యలు చేపట్టకపోతే 20 నుంచి 30 శాతం దిగుబడి తగ్గుతుందని తెలిపారు.

## మైనార్టీ బాలుర గురుకులంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చదువుకునేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎ. ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనార్టీ గురుకుల కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, ఎంఈసీ కోర్సులు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 14వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. మిగతా వివరాలకు ఖేడ్ బాలుర మైనార్టీ కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 9440054943, 9866253277 నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు


నరోత్తం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని గుడ్‌పల్లి, న్యాల్‌కల్ మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ నేత వై నరోత్తం పేర్కొన్నారు. గుడ్‌పల్లి పంచాయితీ ఉప సర్పంచ్ సిద్దురెడ్డి, ఇబ్రహింపూర్ గ్రామ ఉప సర్పంచ్ నాగమ్మ తనయుడు మార్తాండ్ దిగంబర్‌లు తమ అనుచరులతో కారెక్కగా పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికామన్నారు. పార్టీలో చేరిన వారిలో అజిమోద్దీన్, మోహన్ గణేశ్, ఎన్ శంకర్‌రెడ్డి, జి కేశవులు ఉండగా కార్యక్రమంలో శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 8న చెరుకు రైతుల రౌండ్ టేబుల్ సమావేశం

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తారీఖున చెరుకు రైతుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రైతు నాయకులు మొగుడంపల్లి ఆశప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తూర్(బి)లోని ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్య నిర్లక్ష్య, అహంకార దోరణితో రైతు లు, కర్మాగారం కార్మికులు పడరాని పాట్లు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి రైతులు, పరిశ్రమ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆశప్ప సూచించారు.

## ఓటును నమోదు చేసుకోవాలి: పులిమామిడి రాజు

**సదాశివపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున పట్టణంలోని ఉషా కిరణ్ యూత్ మండపంలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ప్రజలు 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ పౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పిలుపు నిచ్చారు. పెళ్లయి పుట్టింటి నుంచి అత్తారింటికి వచ్చిన వారు తమ ఓటరు కార్డులో అడ్రస్‌ను మార్చుకోవాలన్నారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులిమామిడి రాజు సూచించారు.

## మండల కెవిపిఎస్ నూతన కమిటీ నియామకం

### -అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంగయ్య, అరుణ్

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కెవిపిఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం మండల కేంద్రమైన మనూర్‌లో నిర్వహించారు. పాత కమిటిని రద్దు చేసి నూతన కమిటిని జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షులుగా యన్ సంగయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా అతిమేల అరుణ్‌లను ఎన్నుకున్నట్లు నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, అరుణ్‌లు మాట్లాడుతూ మండలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖున మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నరసింహులు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. మిన్పూర్ 132 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, అందుకు ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ నరసింహులు సూచించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్‌డిఓ పరిశీలించారు. మండలంలోని పోసానిపిల్లి, బొమ్మారెడ్డి గూడెం, ఉప్పరు గూడెం, బద్రీ గూడెం, శేరి రామిరెడ్డి గిద్ద, సుల్తాన్‌పూర్, కోర్పోల్,తడ్డన్‌పల్లి, గంగోజిపేటలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రెవిన్యూ అధికారులతో కలిసి ఆర్‌డిఓ పరిశీలించి తగు సూచనలు సలహాలు అందచేశారు.

## మాటలతో గణిత బోధన : ఎంఈఓ

**పుల్కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మాటలతో గణితంను బోధించవచ్చని ఎంఈఓ డి అంజయ్య అన్నారు. శనివారం ఉమ్మడి పుల్కల్ మండలంలోని పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు మండలంలోని శివపేంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా గణితంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. గణిత శిక్షణ తరగతులకు 54 మంది ఉపాధ్యాయులు హాజరయినట్లు పేర్కొన్నారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రభాకర్, రవికుమార్, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన నరోత్తం

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన మర్పల్లి నాగన్న(30) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలుసుకున్న బిఆర్ఎస్ నేత వై నరోత్తం శనివారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరా మర్శించారు. మృతుడి భార్య లక్ష్మిని ఓదార్చి దైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోస్తా కల్పిస్తూ 10వేల రూపాయలను అందించారు.రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుభాష్‌రావు, మాజీ సర్పంచ్ శంకర్, జి నర్సింలు, శ్రీకాంత్, గ్రామస్థులు కేశన్న, సంగమేశ్వర్, జనార్ధన్, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వ్యవసాయ సామాగ్రి చోరీ

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో వ్యవసాయ పొలాల వద్ద నుంచి రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని దుండగులు దోచుకుపోయారు. శుక్రవారం రాత్రి గ్రామ శివా రులో ఒకటి, ఎల్గోయి గ్రామ శివారులో మరో ట్రాన్స్‌ఫార్మర్‌లను దుండగులు తస్కరించుకుపోయారు. పంటల సాగుకు సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్‌లను ఎత్తుకుపోవ దంతో పంటలకు సాగు నీరు అందించలేకపోతామని, ఫలితంగా పంటలు ఎండుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


మద్యం దుకాణాలకు టెండర్‌లను స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

## మద్యం దుకాణం టెండర్ల ప్రక్రియ షురూ

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మద్యం దుకాణాల నిర్వహణ మంజూరు కొరకు టెండర్‌ల ప్రక్రీయ ప్రారంభం అయినట్లు ఎక్సైజ్ సిఐ యం అశోక్‌కుమార్ తెలిపారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని గల 17 దుకాణాలకు రెండు సంవత్సరాలు (2023-25) దుకాణాలను 1 డిసెంబర్ 2023 నుంచి 30 నవంబర్ 2025 వరకు) నడుపుకునేందుకు టెండర్‌లను ఆహ్వానిస్తున్నట్లు, అందిన టెండర్‌లను లాటరీ పద్దతిలో కేటాయిస్తామని అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జహీరాబాద్ నందు 2 ఎస్సీ, 1 గౌడ్‌కు, ఝరాసంగంలో 1 ఎస్సీకి, కోహీర్‌లో 1 ఎస్సీలకు రిజర్వే చేసినట్లు వివరించారు. మిగతా 12 దుకాణాలను జనరల్ కేటగిరికి కేటాయించామన్నారు. మొగుడంపల్లికి 2, రాయికోడ్‌కు 2, జహీరాబాద్‌కు 6, ఝరాసంగంకు 1, కవేలికి 1 కేటాయించామన్నారు. ఆగస్టు 4వ తారీఖు నుంచి ప్రారంభించిన ధరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 18వ తారీఖు సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఆగస్టు 21న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జెఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డ్రా ద్వార మద్యం దుకాణాలను కేటాయించడం జరుగుతుందన్నారు. ధరఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందచేయాలని, ఎక్సైజ్ సూపరిండెంట్ సంగారెడ్డి పేరున 2 లక్షల రూపాయల డిడి, 3 ఫోటోలు, ఆదార్‌కార్డు, పాన్ కార్డులను అందచేయాలని అశోక్‌కుమార్ వివరించారు.

## 36మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ : కార్పోరేటర్


కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలో పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిన అర్హులైన వారికి శనివారం కళ్యాణ లక్ష్మి పథకంలో చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరై 36 మందికి చెక్కులను అందచేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదల ఇంట్లో సంతోషాలను చిందిపచేస్తాయని కార్పోరేటర్ పుష్పనగేష్ వివరించారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారి శ్రీకాంత్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, నాయకులు బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, దాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతో బంగారు భవిష్యత్తు : న్యాయమూర్తి ధనలక్ష్మి


విద్యార్థులకు న్యాయం, చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి ధనలక్ష్మి

**పుల్కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను ఆర్జిస్తే బంగారు భవిత తథ్యమని జోగిపేట కోర్టు న్యాయమూర్తి ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని శివంపేటలోని పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి ధనలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలకు, జల్సాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యపై ఏకాగ్రత ఉంచాలని, అప్పుడే చదువును సునాయాసంగా అందుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది శివప్రసాద్ పుల్కల్ ఎస్ఐ విజయకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

## పేదల ఆరోగ్యానికి పెన్నిధి సిఎంఆర్ఎఫ్ : కార్పోరేటర్

**రామచంద్రాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురైన పేదలు కార్పోరేట్ వైద్యం అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ పథకం పెన్నిదిలా నిలుస్తోందని భారతీ నగర్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు 7 మందికి 3లక్షల 18వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను (బొంబాయి కాలనీకి చెందిన పర్వీన్‌కు 24వేలు, టి మధుబాలకు 60వేలు, విద్యుత్ నగర్‌కు చెందిన మలగొండ యాదవ్‌కు 60వేలు, శ్రీనివాస్ చారికి 60వేలు, పద్మకు 60వేలు, అజాజ్‌కు 16వేలు, ఎల్ఐజి కాలనీకి చెందిన నిస్మకు 38వేల 5వందలు) కార్పోరేటర్ అందచేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఎల్ఓసిలు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు.

### విద్యాభారతి స్కూల్‌లో ఓరియెంటెడ్ కార్యక్రమం

భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కమిటీ హాల్‌లో శనివారం విద్యా భారతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన టీచర్స్ ఓరియెంటెడ్ కార్యక్రమానికి కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యతో పాటు టెక్నాలజీపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎంపి బిబి పాటిల్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు


ఎంపి బిబి పాటిల్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో పునరాభివృద్ది కొరకు 24 కోట్ల రూపాయలను మంజూరు కావడం పట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హైద్రాబాద్‌లోని ఎంపి బిబి పాటిల్ నివాస గృహానికి బిఆర్ఎస్ నాయకులు శనివారం చేరుకుని శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ రైల్వే స్టేషన్‌కు అమృత్ భారత్ పథకంలో చేర్చేలా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవికి ఒప్పించడంలో ఎంపి బిబి పాటిల్ కృతార్థులు అయ్యారని బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, మన్నాపూర్ గ్రామ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, యువ నాయకులు సాయి, ప్రణీత్‌రెడ్డి, మండల యువత అధ్యక్షులు గోవర్దన్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ గుడ్లకు ముద్ర పక్కదారి పట్టకుండా ప్రణాళికలు



**సిర్గాపూర్, కల్హేర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసేకోడి గుడ్లకు పక్కదారి పట్టకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కల్హేర్ మండలంలోని 57 అంగన్వాడీ కేంద్రాలు, సిర్గాపూర్ మండలంలో 52 కేంద్రాలు ఉన్నాయి బాలింతలకు ఇచ్చే పౌష్టికారంలో భాగంగా తెలం గాణ ప్రభుత్వం అనే ముద్ర వేసి కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. కోడి గుడ్లు చిన్న పరిమణంలో రావడం తినడానికి వీలు లేకుండా ఉంటున్నయన్న ఆరోపణలతో పాటు అక్రమాలకు నిరోధించాలన్న ఉద్దేశంతో సంబంధిత అధకార యంత్రంగం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో గుడ్లు అక్రమాలకు ఆడ్డుకట్ట వేసినట్లయ్యింది. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల 3వ తేది నుంచి 8వ తేది వరకు ఒక దఫా, 9వ తేది నుంచి 15వ తేది వరకు రెండు దఫాలుగా సరఫరా చేస్తున్నారు. కోడిగుడ్లు, పక్కదారి పట్టకుండా అధికారులను నియమించి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు.


ఎన్కెపల్లిలో తల్లిపాల వార్సోవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

## ఎన్కెపల్లిలో తల్లిపాల వారోత్సవం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొనగా ఐసిడిఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం అందుతుందన్నారు. పుట్టిన వెంటనే విధిగా తల్లి బిడ్డకు తన పాలను తాగించాలని, ఫలితంగా బిడ్డ ఎదుగుదల సక్రమంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ పరమేశ్వరరి, సుమలత, గర్భిణీలు, బాలింతలు వైష్ణవి, నిర్మల, నస్రిన్, ఆస్మ, జయసుధ, ప్రమీల, రజిత, సుగుణమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు. .

## సిద్దాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డబ్బా పాలతో బిడ్డ ఆరోగ్య దెబ్బతినడంతో పాటు తల్లికి సైతం అనారోగ్యం వస్తుందని అంగన్‌వాడి టీచర్ లక్ష్మి పేర్కొన్నారు. బిడ్డ పుటట్టిన వెంటనే విధిగా తల్లి తన పాపకు పాలను తాగించాలని, అప్పుడే బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉండటంతో పటు అనార్యాగినికి గురికాకుండా ఉంటుందన్నారు.గ్రామ సర్పంచ్ వీరమణి సంగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి వరన్న, ఆశ వర్కర్ నర్సమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ మండలంలో తల్లిపాల వారోత్సవాలు

**న్యాల్‌కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను జరుపుకున్నారు. మండలంలోని న్యామతాబాద్, శంశల్లాపూర్, మల్కన్‌పాడ్ తదితర గ్రామాల్లో జరుపుకున్న తల్లిపాల వారోత్సవాల్లో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే విధిగా తల్లి తన బిడ్డకు పాలను తాగించాలని, తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, బిడ్డతో పాటు తల్లి సైతం అనారోగ్యానికి గురికాకుండా ఉంటుందన్నారు. అంగన్‌వాడి టీచర్ సరళ, సుగుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### సిర్గాపూర్, కల్హేర్ మండలాల్లో..

**సిర్గాపూర్, కల్హేర్ , జులై 5 ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ చంద్రకళ, ప్రమీలలు అన్నారు. శనివారం సిర్గాపూర్, కల్హేర్ మండలాల పరిధిలోని మాసాన్‌పల్లి, వాసర్, సెక్టార్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు మహిళలకు అవగాహన కల్పించారు. వారితో సూపర్‌వైజర్స్ మాట్లాడుతూ డబ్బాపాలు పోత పాలు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్య త్తులో ఆనారోగ్య సమస్యలుఎదుర్కోవడం జరుగుతుందన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రీ రామరక్ష అని అన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల కార్యకర్తలు, అం గన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వంట సామాగ్రి అందజేసిన నాందేడ్ దాతలు

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా దక్షిణ కాశీగా పూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయానికి మహారాష్ట్ర భక్తులు శనివారం వంట సామాగ్రిని అందచేశారు. కేతకి సంగమేశ్వరుడి ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు నిత్యం చేరుకుని దర్శనం చేసుకుంటూ ఉంటారు. ప్రతి మాసంలో వచ్చే అమావాస్య పర్వదినం రోజులు పెద్ద సంఖ్యలో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి తరలవస్తూ ఉంటారు. ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్న భక్తులకు దాతలు, ఆలయ కమిటి తరఫున అన్నదానం చేస్తూ ఉంటారు. వంటలను వండేందుకు అవసరమైన సమాగ్రిని మహారాష్ట్ర నాందేడ్ పట్టణానికి చెందిన భక్తులు సూర్యకాం త్ 80వేల రూపాయల విలువ గల వంట సామాగ్రిని బహుకరించారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం


సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**కోహెడ, ఆగస్టు 5, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రూ. లక్ష రుణమాఫీ చేయడంతో కోహెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు అధ్వర్యంలో శనివారం సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియసేసి అయన చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను రాజులను చేయ డమే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి నిరంతం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పబ్బతి సుగుణమ్మ, జేరిపోతుల మనేమ్మ, గుండ తిరుపతి, గొంటి లక్ష్మయ్య,కొత్తూరి మనోహర్, వరికోల్ మిల్క్ డెయిరీ చైర్మన్ సంది శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ సీఈవో ముంజ మల్లికార్జున్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అందెబాబన్నను సన్మానించిన పులిమామిడి రాజు

**సదాశివపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు బహుజనుల నాయ కులు అందె బాబన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఘనంగా సన్మానించి హ్యాపీ బర్త్‌డే చెప్పారు. షాద్‌నగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన జన్మదిన వేడుకల్లో పులిమామిడి రాజు పాల్గొని బాబన్నను శాలువాతో సత్కరించి నోటిని తీపి చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇంచార్జి పిట్టల రమేష్ ముదిరాజ్, అనంతసాగర్ ఎంపిటిసి సభ్యులు ప్రభాకర్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకుల ముందస్తు అరెస్టు

**పుల్కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లి ముట్టడికి పిలువు నివ్వడంతో శనివారం ఎన్ఎస్‌యుఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపు లోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లా డుతూ గత 9 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒరగబెట్టింది శూన్యమని విచారం వ్యక్తం చేశారు. గ్రూపు 2 పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు ఒకే సారి పెడితే నిరుద్యోగులు ఎలా రాస్తారని, ఈ విషయంపై పాలకులకు కనీస అవగాహన లేకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. విద్యార్థులకు పెండింగ్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకకులు ప్రేమ్ చందర్, నగేష్, ఫెరోజ్, దత్తుగౌడ్, భూమేష్, రమేష్, ఖాజా, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్ఎస్‌యుఐ నాయకులను ఠాణాకు తరలించిన పోలీసులు

